In Public domain. Digitization Muthulakshmi Research Academy

Sanskrit Academy Series No. 105

Selections from Prakrit Literature

ప్రాకృతపాఠమాలికా

Editors of First Edition
Prof. K. Kamala
Dr. Praturi Srinivas

Publisher & General Editor
Prof. Ch. Gopal Reddy
Registrar, Osmania University
Director I/c, Sanskrit Academy

Editor of Second Edition
Dr. Joshi Santosh Kumar
Research Assistant

SANSKRIT ACADEMY
(Adarsha Shodha Sansthan)
Recognised by Rashtriya Sanskrit Sansthan under Ministry of HRD,
Government of India, New Delhi
Osmania University, Hyderabad - 500 007 (T.S)

2018

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

Sanskrit Academy Series No. 105

Selections from Prakrit Literature

ప్రాకృతపాఠమాలికా

Editors of First Edition

Prof. K. Kamala
Dr. Praturi Srinivas

Publisher & General Editor

Prof. Ch. Gopal Reddy
Registrar, Osmania University
Director I/c, Sanskrit Academy

Editor of Second Edition

Dr. Joshi Santosh Kumar
Research Assistant

SANSKRIT ACADEMY
(Adarsha Shodha Sansthan)
Recognised by Rashtriya Sanskrit Sansthan under Ministry of HRD,
Government of India, New Delhi
Osmania University, Hyderabad - 500 007 (T.S)

2018

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ISBN – 978-93-80171-40-1

Selections from Prakrit Literature

ప్రాకృతపాఠమాలికా

Publisher & General Editor

Prof. Ch. Gopal Reddy

Registrar, Osmania University

Director I/c, Sanskrit Academy

Editor of Second Edition

Dr. Joshi Santosh Kumar

Research Assistant

© copyrights reserved

First Edition: 2003

Second Edition: 2018

Copies: 1000

Price: 60/-

Copies can be had from:

SANSKRIT ACADEMY

(Adarsha Shodha Sansthan)

Osmania University,

Hyderabad - 500 007. (T.S)

Phone & Fax: 040-27070281

Website: www.osmania.ac.in/sanskritacademy

E-mail: sanskritacademyhyd@gmail.com

Printed at: **Hyderabad**

In Public domain. Digitization Muthulakshmi Research Academy

Foreword

Prakrit is a kind of bridge between the Sanskrit and the Indian languages. Likewise, the study of Sanskrit would remain incomplete without proficiency in Prakrit. Eminent scholars like A.C. Woolner, Jacobi, Weber,and Rhys Davies have made memorable efforts in this direction. Emulating their ideal, Dr. K.Kamala, Professor in the Sanskrit Department of the Osmania University rendered noteworthy service to this cause during her tenure as Director of the Sanskrit Academy during 1996-2007. Dr. Kamala is a distinguished scholar who made remarkable contribution to the sustenance of the literature of Prakrit language. She did her doctoral research in Prakrit and published a translation Vajjalaggam, a well known Prakrit work. Taking cognizance of the Prakrit inclusions in M.A. Sanskrit syllabus and in association with Dr. Praturi Srinivas, Principal of Sri Venkateswara Vedanta Vardhini Sanskrit College, she has published for the first time, "Selections from Prakrit Literature" in the year 2003. The demand for this book was such that it went out of print in a short while. Post graduate scholars use photo copies of this book even now. Responding to the need and request of such students, the Sanskrit Academy is bringing out a reprint of the "Selections from Prakrit literature".

Appreciations go to Dr. Joshi Santosh Kumar, Research Assistant, whose efforts are primarily responsible for this second print seeing light and other employees of the Academy for their active cooperation.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

We express heart-felt gratitude to all those who have supported the production of this reprint by providing necessary resources in time.

We are greatly thankful to Prof.S.Ramachandram, Vice-Chancellor, Osmania University and Chairman of Sanskrit Academy, Prof. Parameswara Narayana Shastry, Vice-Chancellor, Rashtriya Sanskrit Sansthan, as also to Prof. S. Subrahmanya Sarma, Registrar, Rashtriya Sanskrit Sansthan.

We hope this volume of "Selections from Prakrit literature" will be useful to students, as well as researchers of Sanskrit and Prakrit language literatures.

Prof. Ch. Gopal Reddy
Registrar, Osmania University
& Director i/c , Sanskrit Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రాకృత సరస్వతి

ప్రాకృతభాష ఆంధ్ర సంస్కృతభాషల మధ్య వంతెన వంటిది. ఏ భారతీయ భాషకైనా ఈ సూత్రము వర్తిస్తుంది. బౌద్ధ, జైన, లౌకికసాహిత్యాలనే మూడు పాయలుగా ప్రవహించిన ఈ ప్రాకృత త్రివేణి జన సాధారణభాష. కాబట్టి క్రీ.పూ. అయిదారువందల సం॥ల కాలం నాటికే అధ్యయన యోగ్యమైన వేదభాషనుండి విడిపోయి ప్రాంతభేదాలనుబట్టి అచ్చుల, హల్లుల ఉచ్చారణలో వైవిధ్యాన్ని అప్రయత్నంగా సంతరించుకున్నది.

సంస్కృత ప్రాకృతభాషల జన్యజనకసంబంధము విషయములో మతభేదాలున్నవి. సంస్కృతము ప్రకృతి – ప్రకృతి నుండి వచ్చింది ప్రాకృతము అని ఒక వాదము, ప్రాకృతమే ప్రకృతి. దాని నుండి సంస్కరించబడిన భాష సంస్కృతమని వేరొక వాదము – ఏ ప్రాకృతమునుండి సంస్కరించబడినదీ సంస్కృతము? మాగధియా? పైశాచియా? మహారాష్ట్రీ లేక శౌరసేనియా? వేదకాలమునాటి విశేషణములు లేని ఒక భాష – ఆ భాషనుండి సంస్కరించబడిన సంస్కృతము ఏర్పడితే, దాని పాయలుగా మాగధి వంటి భాషలు విస్తరించినవని అంగీకరించడము యుక్తి యుక్తము – సంస్కృత ప్రాకృత భాషలు కలిపితేనే భారతీయ సాహిత్యములో ప్రాచీన, మధ్యయుగాల సాహిత్య వికాసము పరిపూర్ణమవుతుంది.

ప్రాచీనభారతదేశములో ఒక దశలో జనము సంస్కృతభాషను అర్థము చేసుకున్నా, ఆ భాషలో మాట్లాడటం జనసామాన్యానికి సాధ్యము కాలేదు. వారు తమ వ్యవహారయోగ్యాలైన ప్రాకృతాలలో సమాధానాలు చెప్పేవారు. ఇది నాటకాలలో పాత్రోచితభాషలో వ్యవహరించడమనే సంప్రదాయానికి దారి తీసింది. సంస్కృతరూపకాలలో దాదాపు సగము ప్రాకృతభాషలలో వ్యవహారము సాగుతుంది. కాబట్టి సంస్కృతాధ్యయనము గూడా ప్రాకృతము వస్తేనే పరిపూర్ణమవుతుంది.

విశ్వవిద్యాలయాలలో ఎమ్.ఎ. చదివే విద్యార్థులకు ప్రాకృత

In Public domain. Digitization Muthulakshmi Research Academy
పాఠ్యప్రణాళికనొకదానిని తయారుచేసి నూరు, నూట ఏబది సం॥లకు పూర్వము A.C. Woolner పండితుడు. ఈ పాఠాలకు ఇంగ్లీషులో అనువాదాన్ని భాషలను గూర్చిన వ్యాకరణాంశాలను పొందుపరచి ప్రామాణికమైన గ్రంథాన్ని ముద్రించినాడు. A.C. Woolner, Jacobi, Weber, Rhys Davies వంటి వారెందరో క్రీ॥శ॥ 19వ శతాబ్దంలో ప్రాకృతానికి, బౌద్ధ, జైన సాహిత్యాలకు ఎనలేని సేవ చేసినారు.

ప్రస్తుత పాఠ్యాంశాలు, ఎక్కువగా నాటకాలనుండియేగాక, జైన కల్పసూత్రాల నుండి, కాలకాచార్యచరితము వంటి కథలనుండి, గాథాసప్తశతి, సేతుబంధము వంటి ప్రాకృతకావ్యాలనుండి సేకరించబడినవి. శౌరసేనీ, మహారాష్ట్రీ, జైనమహారాష్ట్రీ, అర్ధమాగధీ భాషలపరిచయము ఇక్కడ జరుగుతున్నది.

ప్రస్తుత ప్రాకృతాన్ని సంస్కృతఛాయను నాగరిలిపిలో వ్రాసి, దానికి తెలుగు అనువాదాన్ని ఇస్తే తెలుగు దేశములో ప్రాకృతము చదువగోరిన వారికి సౌకర్యము ఏర్పడుతుందని ఈ చిన్నపుస్తకాన్ని ముఖ్యంగా విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని సంస్కృతఅకాడెమీ ప్రచురణ చేస్తున్నందులకు చాలా ఆనందముగా ఉన్నది. కాలకాచార్య కథానకము, కల్పసూత్రము అనే పాఠ్యాంశాలకు సంస్కృతఛాయ దుర్లభమవడం చేత యథాశక్తి ఛాయను సిద్ధం చేయడం జరిగింది. ఈ పుస్తకము ద్వారా పాఠకులకు ప్రాకృతం విషయంలో ఒక అవగాహన ఏర్పడితే మా ప్రయత్నము సార్థకమయినట్లే – అంతేగాక, తెలుగులో అచ్చ తెనుగు పదాలుగా గుర్తింపబడిన పదాలు, ప్రకృతి – వికృతి అని స్కూలు పాఠ్యపుస్తకాలలో నేర్పిస్తారు. ఈ వికృతి అంటే అచ్చతెలుగు పదాలన్నీ దాదాపు ప్రాకృతపదాలే.

భారతప్రభుత్వములో మానవసంసాధనశాఖకు (Ministry of H.R.D.) అంగంగా రాష్ట్రీయసంస్కృతసంస్థానము దేశములో నాలుగుచెఱగుల ఆదర్శవిద్యాలయాలకు, ఆదర్శశోధసంస్థానాలకు ఉదారంగా ధన సహాయాన్ని ఇస్తూ, గ్రంథప్రచురణకు దోహదము కలిగిస్తున్నది. వారు అనుదానము చేసిన ద్రవ్యరాశివల్లనే సంస్కృతఅకాడెమీ తరపున ఈ గ్రంథప్రచురణకు సులభ సాధ్యమయింది. అందుకని భారత ప్రభుత్వానికి, సంస్కృత సంస్థానానికి తొలుత కృతజ్ఞతలను చెప్పుకుంటున్నాను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సంస్కృతఅకాడెమీ స్థాపించి క్రీ॥ 2004 [illegible] పూర్తి అవుతుంది. ఈ అర్ధశతాబ్ద కాలంలో ఎన్నో ఒడిదుడుకుల నెదుర్కుంటూ ఈ సంస్థ నిలదొక్కుకోవడానికి, ఈ వేళ భారతప్రభుత్వము గుర్తింపు దీనికి రావడానికి ఉస్మానియావిశ్వవిద్యాలయము చేసిన సహాయము, ప్రోత్సాహము, స్థానబలమూ కారణము. విశ్వవిద్యాలయ ఆవరణలో ఈ సంస్థ ఉండడం వలన, దీనికొక మాన్యత ఏర్పడింది. వర్తమానదశలో విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులుగా ఆచార్య వి.రామకిష్టయ్యగారు, ఆచార్య డి.సి.రెడ్డిగారు, ఆచార్య జె.అనంతస్వామిగారు, రిజిస్ట్రారు శ్రీ ముత్యంరెడ్డిగారు గణనీయమైన సహాయాన్ని చేసి ఈ సంస్థను నిలబెట్టినారు. వారికి నా ధన్యవాదాలను తెలుపుకుంటున్నాను. యూనివర్సిటీ యంత్రాంగానికంతటికి నా ధన్యవాదాలు – ఒక్కొక్కరిని పేరు పేరునా లెక్కబెటితే ఈ పట్టిక అనంతమవుతుంది కదా!

సంస్కృతఅకాడెమీలో ఎడిటర్‌గా పనిచేస్తున్న డా॥ వి. శ్రీనివాసశర్మ, రిసెర్చ్ అసిస్టెంటుగా శ్రీ కె.వి.సూర్యప్రకాశ్ యథోచితంగా నాకు సహాయం చేస్తూ ఉన్నారు. వారికి నా శుభాకాంక్షలు.

ఈ గ్రంథనిర్మాణంలో ప్రతి దశలోనూ, అంటే ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకున్నప్పటినుండి, సంస్కృతఛాయలు లేని పాఠాలకు ఛాయను తయారుచేయడం, పాఠనిర్ణయం మొదలైన విషయాలలో, ప్రూఫుదిద్దడములో, ముద్రణకార్యాన్ని మొత్తము నిర్వహించడములో ప్రచురణ కర్తగా కాక, సహాధ్యాయిగా, సలహానిస్తూ నాకు తోడ్పడిన డా॥ప్రాతూరి శ్రీనివాస్, (ప్రిన్సిపాల్, వేదాంతవర్ధినీ సంస్కృత కళాశాల, బోయిన్‌పల్లి, హైదరాబాదు)కు నేను ధన్యవాదాలు చెప్పను. అతడు భవిష్యత్తులో సంస్కృత ప్రాకృత భాషారంగాలలో ప్రగతిని సాధించి, విద్వాంసులమన్ననలను అందుకోవాలని శుభాకాంక్షలను మాత్రము అందజేస్తాను. సుజాతగ్రాఫిక్స్ అనే ముద్రణసంస్థద్వారా డా॥శ్రీనివాస్ అందిస్తున్నసేవకు మాత్రం ధన్యవాదాలను సమర్పిస్తున్నాను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శ్రీమాన్ వరవస్తువెంకటరామానుజస్వామివారు, శ్రీరాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు, శ్రీపుట్టపర్తినారాయణాచార్యులు, శ్రీపంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారు, శ్రీ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు, శ్రీ తిరుమల రామచంద్ర, శ్రీ అవధానము చంద్రశేఖరశర్మగారివంటి విద్వాంసులు ఇటీవలి కాలంలో తెలుగు దేశంలో ప్రాకృతానికి ప్రచారాన్ని కలిగించిన ప్రాతఃస్మరణీయులు, మహామహోపాధ్యాయ శ్రీపుల్లెలశ్రీరామచంద్రుడుగారు రచించిన "ప్రాకృత సాహిత్య చరిత్ర" ఇప్పుడు ప్రాకృత ప్రాశస్త్యాన్ని వివరించే గ్రంథము. ఇట్లాంటి పుస్తకాలెన్నో రావలసిన అవసరమున్నది.

నా ఈ చిన్న ప్రయత్నాన్ని పాఠకులు మన్నించగలరని ఆశిస్తున్నాను.

ఇట్లు

కె. కమల

డైరక్టరు, సంస్కృత అకాడెమీ

ఉస్మానియావిశ్వవిద్యాలయం, హైదరాబాదు

స్వస్తిశ్రీ స్వభానునామ సంవత్సర

వైశాఖశుద్ధతదియ, అక్షయతృతీయ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

विषयसूची

	ప్రాకృతభాష – సాహిత్యము	01
	ప్రాకృతభాషలవైశిష్ట్యము	05
	మధ్యయుగములో వికసించిన ప్రాకృతాలు	08
1.	रत्नावली	14
2.	अभिज्ञानशाकुन्तलम्	17
3.	मृच्छकटिकम्	21
4.	कर्पूरमञ्जरी	30
5.	अभिज्ञानशाकुन्तलम्	38
6.	मृच्छकटिकम्	40
7.	गाथासप्तशती	41
8.	सेतुबन्धः	46
9.	कालकाचार्यकथनकम्	54
10.	कल्पसूत्रम्	61

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain, Digitization Muthulakshmi Research Academy

ప్రాకృతభాష - సాహిత్యము

సంస్కృతప్రాకృతములు ఒకే నాణెమునకు ఇరుపక్కలవంటివి. వేదభాషలోనే ప్రాకృతప్రయోగములను పోలిన ప్రయోగములున్నవని కర్ణేభిః (ప్రా. కణ్ణేహిం) వంటి ప్రయోగములను చూచిన విద్వాంసులు అభిప్రాయపడిరి. వేదభాషకు భాష, దేవీవాక్ అనిపేర్లు ఉన్నట్లు సంస్కృతము అనే పేరు తరువాత వచ్చినట్లు తెలియుచున్నది. రామాయణసుందరకాండలో హనుమంతుడు సీతాదేవిని అశోకవనములో దర్శించి ఆమెతో ఏమి మాటలాడవలయునని యోచిస్తూ ఇట్లా అంటాడు.

"వాచం చోదాహరిష్యామి ద్విజాతిరివ సంస్కృతామ్,
రావణం మన్యమానా మాం సీతా భీతా భవిష్యతి"

(నేను ద్విజాతివలె సంస్కృతభాషను ప్రయోగించి సంభాషణము చేసినట్లయితే, రావణుడే మారురూపులో వచ్చి తనను తర్జించుచున్నాడని తలచి సీత బిత్తరిల్లుతుంది అని భావము. రావణబ్రహ్మ మాట్లాడేది సంస్కృతభాష)

జన సామాన్యము పలుకుబడులతో బాగా ఎదిగిన భాష ప్రాకృతమైతే దాని సంస్కృతరూపము అంటే సంస్కరింపబడినరూపము సంస్కృతము అని తెలుస్తున్నది. ఈ విధంగా సంస్కృత ప్రాకృత ప్రవాహములు ఒకదానితో నొకటి ఒరుసుకుంటూ పారినవి.

సంస్కృతభాష ప్రకృతి. దానినుండి అనగా ప్రకృతి నుండి పుట్టినది ప్రాకృతము అని ఆలంకారికులు చెప్పినారు.

ప్రకృతిః సంస్కృతమ్ తత్ర భవం ప్రాకృతమ్ అని. అట్లుగాక ప్రాకృతము నుండే సంస్కరించబడిన సంస్కృతభాష పుట్టిందని వాదించేవారూ ఉన్నారు.

ఈ మధ్యలో ఒక జైనసాధువు ఇట్లా అన్నారు. మానవుడు ప్రకృతినుండి దూరంగా పోయే కొద్ది ఆపదలలో చిక్కుకుంటున్నాడు. అట్లే ప్రకృతి (ప్రజలు)లో సహజంగా వచ్చిన ప్రాకృతభాషనుండి దూరంగా పోయేకొద్ది ఆపదలను కొని తెచ్చుకున్నట్లే అయినదని ఆ సాధువు చమత్కరించలేదు. నిష్ఠతో అన్నాడు.

పాణినీయమైన సంస్కృతభాషకు, పలుకుబడులకు, కారకప్రయోగాలకు ప్రామాణికత ఏర్పడినది. అట్లే కోశకారులందరు సంస్కృతపదజాలాన్ని చేర్చి అనేక

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కోశాలను నిర్మించినా అమరకోశము కోశగ్రంథాలలో ప్రమాణమైనది. భాష అంటే, సాహిత్యమంటే రామాయణమే, ఇది సాహిత్య ప్రమాణాలలో మేరునగ సమానమైనది. రామాయణభాష ఈ నాటికిని చెక్కు చెదరకుండా ప్రయోగములో ఉన్నది. ఏదైనా చిన్న చిన్న మార్పులు చేర్పులు పలుకుబడులలో వచ్చి ఉండవచ్చును. అంతేకాని ఈనాటివరకు మౌలికమైన మార్పులేవీ భాషలో రాలేదు. రామాయణము తరువాత సంస్కృతసాహిత్య సౌధమునలంకరించిన మహాకవులందరున్నూ, కావ్యసౌందర్యము కొరకు ప్రౌఢప్రయోగాలకొరకు, శ్లేషవిరోధాభాసాలకొరకు ప్రయత్నించినవారే కాని భాషాస్వరూపమును మార్చే ప్రయత్నము చేయలేదు. ఆ విధంగా చేసిన ప్రయత్నాలన్నీ ప్రాకృతరూపాలుగా, అపభ్రంశరూపాలుగా పరిణమించి చీలిపోయినవి. కాబట్టి ఈనాటికి కూడా సంస్కృతకవులు రామాయణ భాషలో రచనలు చేస్తున్నందువలన, రామాయణము సులభంగా అర్థమవుతున్నది. ఇదే సంస్కృతభాష అమరభాష అని చెప్పడానికి కారణమై ఉంటుంది.

ఇందుకు భిన్నంగా ప్రాకృతము మార్పు చెందుతూ ఉండే భాష దేశాన్ని, కాలాన్ని బట్టి వివిధములైన మార్పులు ఈ భాషలోవచ్చి అపభ్రంశములుగా ఈనాటి భారతీయభాషలుగా ఈ ప్రాకృతగంగ ప్రవహించింది. లిఖిత రూపములో వచ్చిన ప్రాకృతములలో ప్రాచీనమైనది పాళీప్రాకృతము, గౌతమబుద్ధుడు ధర్మ ప్రచారము చేసినది ఈ ప్రాకృతములోనే. త్రిపిటకసాహిత్యము, దాని వ్యాఖ్యానగ్రంథాలు అనగా సుత్త, వినయ, అభిధమ్మ పిటకములు, దీపవంశో, మహావంశోవంటి వ్యాఖ్యానాలు, మిళిందపన్హోవంటి సంవాదగ్రంథాలు, ఆనాటి శాసనాలు పాళీ ప్రాకృతములో వచ్చినవే. వర్ధమానమహావీరుడు గౌతమబుద్ధుని సమకాలికుడు. జైనధర్మమునకు మూలగ్రంథములనతడు అర్ధమాగధీ ప్రాకృతములో ప్రవచనము చేసెను. క్రమముగా జైనులు శౌరసేనీ, అపభ్రంశభాషలను గూడా ఆశ్రయించిరి.

ఈ విధంగా బౌద్ధ జైన ధర్మములకు ప్రాకృతభాష ఉపాదేయమైనది. దీనికి తోడు ధర్మ నిరపేక్షమైన ప్రాకృతము గూడా జనసామాన్యములో ప్రచారములో ఉండటమువలన ప్రాకృతసాహిత్యము బహుముఖంగా వికసించినది. గ్రామ జీవనమును చిత్రించే ప్రాకృతామృతమును గాథాసప్తశతీ గ్రంథము పంచిపెట్టింది. ఇది మూడవపాయ. గాథాసప్తశతీపరంపరను అనుసరించి ప్రాకృతసంస్కృత-

In Public domain. Digitization Muthulakshmi Research Academy
సాహిత్యములు రెండుకూడా వికసించినవనడంలో అతిశయోక్తి లేదు. ఇక నాల్గవపాయ సంస్కృతనాటకాలలో పాత్రోచితభాషారూపములో దర్శనమిచ్చే వివిధ ప్రాకృతాలు. గాథాసప్తశతిని సంకలనము చేసిన రాజకవి. క్రీ.శ. ఒకటవ శతాబ్దములో గోదావరీతీరంలో వెలసిన మహారాష్ట్రము (ఈనాటి ఆంధ్రదేశం గూడా గోదావరీ తీరంలో ఉన్నందున ఇది గూడా భాషాపరంగా అప్పటి మహారాష్ట్రంలో భాగం కావచ్చును) పరిపాలించినవాడు హాలశాతవాహనచక్రవర్తి. అశోకునికాలంలో, శాతవాహనులకాలంలో గూడ ప్రాకృతము రాజభాష. క్రీ.శ. నాల్గవశతాబ్దమువరకు దక్షిణదేశంలో వచ్చిన శాసనాలన్నీ చాలావరకు ప్రాకృతములోనే ఉండడము విశేషము.

అయితే ఒక భేదము కనిపిస్తున్నది. ప్రాకృతభాషాస్వరూపము తొందరతొందరగా మారినది. పాలీ ప్రాకృతము సంస్కృతానికి సన్నిహితమైనది. ప్రాచీన పర్షియన్‌భాషవలె శౌరసేని కొంతవరకు సులభగ్రాహ్యము. రాను రాను ప్రాకృతములో తప్పనిసరిగా దేశీపదాలు చేరినవి. అపభ్రంశరూపాలు ప్రబలినవి.

ఒక ప్రాంతములో ప్రచారములో ఉన్న దేశీ పదజాలము వేరొక ప్రాంతము వారికి తెలియడమంత సులభము కాదు. ఇట్టి సమస్యలను పరిష్కరించడానికి విధిగా ప్రాకృతగ్రంథాలకు సంస్కృతఛాయలు, (వ్యాఖ్యానాలు గూడా) అవసరమైనవి. రానురాను సంస్కృతమాధ్యమముతో గ్రంథస్థ ప్రాకృతాన్ని అర్థము చేసికొనవలసి వచ్చింది. ప్రాకృతప్రకాశము వంటి ప్రాకృతవ్యాకరణగ్రంథాలు గూడా, పాణినీయసంప్రదాయాన్ని అనుసరించడం, కారకము, క్రియాపరిచ్ఛేదాలలో సంస్కృతపరిభాషను పాటించడము, సంస్కృతభాషలో వాటిని రచించడము విశేషము. యావద్భారతములో ప్రచారము కావడానికి జైనులు, బౌద్ధులు గూడా క్రీ.పూ. ఒకటవశతాబ్దము కాలమునుండి సంస్కృతభాషను ఆశ్రయించినారు. సంస్కృత ప్రాకృతములకున్న భేదమిది. అందువల్లనే సంస్కృతము అమరభాష అయింది.

ప్రాంతభేదాలననుసరించి మహారాష్ట్రీ, శౌరసేనీ, మాగధీ, అర్ధమాగధీ ప్రాకృతాలుగా ప్రాకృతసాహిత్యము వికసించింది. జైన బౌద్ధ సాహిత్యములతోబాటు, తదితరముల ప్రాకృతగ్రంథములలో శాస్త్రగ్రంథాలతోబాటు వచ్చిన కావ్యాలలో గాథాసప్తశతి వంటి వానిలో మౌలికంగా గ్రామజీవనము, పర్వతీయుల జీవనాన్ని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వర్ణించే చిత్రాలు, ఆనాటి వివిధ వృత్తులను, కుటుంబసభ్యుల పరస్పర సంబం బాంధవ్యములను వర్ణించేవి, ప్రకృతి వర్ణనాత్మకాలుగానుండడము విశేషము.

ఇంతగా ప్రాకృతాన్ని ఆదరించిన బౌద్ధులు, జైనులు గూడా క్రీ.పూ. ఒకట శతాబ్దము నుండి లలితవిస్తరపురాణమువంటి సంస్కృతగ్రంథాలను రచిం బౌద్ధసంస్కృతానికి శ్రీకారము చుట్టడము సంస్కృతములో ఉండే స్థైర్యా చూపిస్తున్నది. ఇదే వరుసలో అశ్వఘోషుడు. ఆచార్య నాగార్జునుడు, వసుబంధుः అనఙ్గుడు మున్నగు బౌద్ధాచార్యుల సంస్కృతరచనలు బౌద్ధసంప్రదాయాని అలంకారాలైనవి.

సంస్కృత మహాకావ్యసంప్రదాయాన్ని అనుసరించి చేసిన రచనలు క్రీ.శ. 5 శతాబ్దములో వాకాటక వంశరాజైన ప్రవరసేనుడు రచించిన సేతుబంధము, క్రీ. ఏడవ శతాబ్దములో వాక్పతిరాజు రచించిన 'గౌడవహో' కావ్యమువంటివి కోవలో చేరినవే.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రాకృతభాషలవైశిష్ట్యము

1) ప్రాకృతభాషలు సంస్కృతము వలెనే ప్రకృతి ప్రత్యయ విభాగాలను కలిగి ఆ ప్రత్యయాలు సుబంత, తిజంత రూపాలలో ప్రాతిపదికముతోనూ, ధాతువుతోనూ కలిసి రంగరించుకొని పోతాయి. దీనినే శ్లిష్టయోగాత్మకభాష (Inflectional Language) అని అంటారు.

2) సంస్కృతవ్యాకరణరూపాలలోని క్లిష్టతను తగ్గించి సరళంగా చేసే ప్రయత్నము ప్రాకృతాలలో కనిపిస్తుంది. జనము అప్రయత్నముగా సాధించినదే ఈ సరళత్వము.

3) ప్రాకృతాలలో శబ్దరూపాల ధాతురూపాల సంఖ్య బాగా తగ్గిపోయింది.

4) శబ్దరూపాలు మూడు, నాలుగు రకాలుగా మాత్రమే మిగిలిపోయినవి అట్లాగే ధాతురూపాలు కూడా ఒకటి, రెండు తెగలలో వింగడించబడ్డాయి.

5) అస్పష్టతను తొలగించడానికి కారక చిహ్నాములను ప్రాకృతములో 'పరసర్గ'లుగా మలచినారు.

6) సంస్కృతభాష ప్రకృతిప్రత్యయసంయోగాత్మకము, ఈ దిశనుండి ప్రాకృతములలో వియోగాత్మక ప్రయత్నము, అంటే విడగొట్టే ప్రయత్నము జరిగింది.

7) ప్రాకృతాలలో అన్ని శబ్దాలు ప్రాయికముగా అకారాంతరూపాలను అనుసరించినవి. అట్లే ధాతువులన్నీ 'భూ' ధాతురూపాలను అనుసరించినవి.

8) చతుర్థీ విభక్తి లోపించింది. ప్రథమా, ద్వితీయా విభక్తుల బహువచన రూపాలు సమానమైనవి.

9) ద్వివచనము, ఆత్మనేపదము లోపించినవి.

10) ధ్వనిపరివర్తనము జరిగింది. సంయుక్తాక్షరాల స్థానములో పూర్వవ్యంజనానికి గాని పరవ్యంజనానికి గాని ద్విత్వము రావడమో పూర్వమున్న అచ్చుదీర్ఘం కావడమో జరిగింది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

11) ప్రాకృతాలలో అచ్చులో ఋ, ౠ, ఌ, ఓ, ఐ, ఔలు లోపించినవి. హల్లులలో య, శలు లోపించినవి. మాగధీ ప్రాకృతములో మాత్రము య, శలు నిలిచి సకారము లోపించింది.

12) లిఙ్, లిట్, ఌఙ్,ల కారాలు లోపించినవి.

13) సంస్కృతములో లేని హ్రస్వ 'ఎ' కారము 'ఒ' కారము వచ్చినవి. తెలుగు భాషలో ఈ రెండు అచ్చులు ప్రాకృతాలనుండే వచ్చినవి.

14) శబ్దాలలోని చివరి వ్యంజనము ప్రాయికముగా లోపించినది.

15) హ్రస్వమైన అచ్చు తరువాత రెండింటికన్న ఎక్కువ హల్లుల ప్రయోగము జరుగదు. అట్లాగే దీర్ఘములైన అచ్చుల తరువాత ఒకటికి మించి హల్లుల ప్రయోగము జరుగదు.

16) ఋకార స్థానములో అ, ఇ, ఉలు ఆదేశములైనవి. ఐ కారము 'ఏ'గా, ఔకారము 'ఓ' గా మారినవి. పదమధ్యములో ఉన్న హల్లు లోపించినప్పుడు పూర్వమందున్న అచ్చునకు దీర్ఘము వచ్చింది. అనుదాత్త స్వరము లోపించింది. సంప్రసారణము జరిగి 'య' కారమునకు 'ఇ' కారము, వకారమునకు 'ఉ' కారము ఆదేశంగా వచ్చినవి.

17) పదమధ్యములో ఉన్న

అ) క, త, ప, లు, గ, ద, బ,లుగా మారడంగాని, లోపించడంగాని జరిగింది.

ఆ) 'య' కారమునకు ఎప్పుడూ లోపమే వచ్చింది.

ఇ) మహాప్రాణాలైన ఖ, ఘ, థ, ధలకు 'హ'కారము ఆదేశముగా వచ్చింది.

ఈ) 'ట' కారానికి 'ఢ', 'డ' కారానికి 'ఢ' ఆదేశములైనవి.

ఉ) 'ప' కారము 'వ' కారంగా మారింది.

ఊ) శ, ష, స ల స్థానంలో 'స' కారము వచ్చింది. మాగధిలో మాత్రము ఈ మూడింటి స్థానంలో 'శ' కారము ఆదేశముగా వచ్చింది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

18) సంయుక్తాక్షరాలు అనేక పరివర్తనాలకు లోనైనవి.

అ) సంయుక్తాక్షరాలలో రెండు స్పర్శములు (హల్లులు) ఉన్నప్పుడు వానిలో పరసవర్ణము ఆదేశముగా వచ్చింది. ఉదా: వర్గ–వగ్గ, దీర్ఘ–దీగ్ఘ.

ఆ) స్పర్శతరువాత అనునాసికమువస్తే పూర్వసవర్ణము వచ్చింది.

ఇ) 'జ్ఞ' స్థానంలో 'ణ్ణ' వచ్చింది. ఉదా: ప్రజ్ఞప్తి – పణ్ణత్తి.

ఈ) 'ల' కారము తరువాత స్పర్శ అక్షరము వస్తే పరసవర్ణము వచ్చింది.

ఉ) 'క్ష' కార స్థానములో 'క్ఖ' గాని 'ఛ్ఛ'గాని చోటు చేసుకున్నవి.

ఊ) 'త్య' 'చ్చ'గా మారింది. సత్యము – సచ్చము, నిత్యము – నిచ్చము, నిచ్చలు – పథ్యము – పచ్చెము. 'ధ్య' 'ఝ'గా మారింది. ధాన్యము – ఝాణము – జెన్.

ఋ) 'ర' కారము తరువాత వచ్చే స్పర్శాక్షరానికే ద్విత్వము వచ్చింది. వర్గ–వగ్గ.

19) 'విసర్గ' సర్వత్ర లోపించింది. ప్రథమావిభక్తి ఏకవచనంలో వచ్చే విసర్గకు 'మాగధి'లో 'ఏ' కారము, ఇతర ప్రాకృతాలలో ఓకారము ఆదేశంగా వచ్చినవి.

20) ధాతువుల అర్థాలలో చాలామార్పులు వచ్చినవి.

21) సంగీతాత్మక స్వరాల స్థానంలో బలాఘాతక స్వరాలు వచ్చినయి.

22) తద్భవశబ్దాలప్రాచుర్యము ఎక్కువయింది. వీనినే తెలుగులో 'వికృతి' అని అంటారు. 'ప్రకృతి' సంస్కృతం 'వికృతి'. ఇదే తద్భవమైంది.

ఉదా:	ప్రకృతి		వికృతి
	విష్ణుః		వెన్నుడు
	ఉపాధ్యాయః > ఉవజ్ఝాఓ	–	ఒజ్జ
	అగ్నిః > అగ్గీ	–	అగ్గి
	ఏకమ్ > ఎక్కమ్	–	ఎక్కము

* * * * *

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మధ్యయుగములో వికసించిన ప్రాకృతాలు

ప్రాచీన బౌద్ధయుగములో బుద్ధుని ప్రవచనాలు పాలీ ప్రాకృతములో సాగినవి. ఇది అత్యంతప్రాచీనప్రాకృతము. సంస్కృతానికి ఈభాషకు భేదము చాలాతక్కువ. ఆ తరువాత క్రీ.పూ. ఒకటవ, రెండవశతాబ్దములకాలమునుండి క్రీ.శ. నాల్గవ శతాబ్దమువరకు భారతదేశములోని శాసనాలన్నీ ఎక్కువభాగము ప్రాకృతాలలో ఉన్నవి. ఇది రాజశాసనభాష. ఇదే కాలములో సంస్కృతనాటకాలలో వచ్చిన పాత్రోచితభాషలుగా ప్రాకృతానికి సంస్కృతసాహిత్యములో ఏర్పడిన ఉన్నతస్థానముతో బాటు స్వతంత్రప్రాకృతసాహిత్యవికాసము గూడా ఖండకావ్య, మహాకావ్య రూపాలలో ఈ కాలములోనే జరిగింది. ఈ ప్రాకృతాలను గురించి భరతముని నాట్యశాస్త్రములో ఈ విధంగా ప్రస్తావించినాడు.

మాగధ్యవంతిజా ప్రాచ్యా శూరసేన్యర్ధమాగధీ ।
బాహ్లీకా దాక్షిణాత్యాచ సప్తభాషాః ప్రకీర్తితాః ॥ *(నా.శా. 17-48)*

మాగధి, ఆవంతి, ప్రాచ్య, శౌరసేని, అర్ధమాగధి, బాహ్లిక, దాక్షిణాత్య అని ప్రాకృతములు ఏడువిధములు.

ప్రాకృతవ్యాకరణకర్తలలో అతిప్రాచీనుడు వరరుచి. ఈయన ప్రాకృత ప్రకాశములో నాలుగు ముఖ్యప్రాకృతములను ప్రస్తావించెను. అవి శౌరసేనీ, మాగధీ, మహారాష్ట్రీ, పైశాచీ భాషలు. మాగధీభాషనే అర్ధమాగధిభాషగా ఒక పాయగా చీలింది. ఈ ప్రాకృతాల పరిచయమిట్లున్నది.

1) శౌరసేనీ:

మధురానగర ప్రాంతము ఢిల్లీ దగ్గర ఉన్నది. దీనిని శూరసేనదేశమని అంటారు. ఇది మధ్యదేశభాష. నాటకాలలో ఈభాషాప్రయోగము విస్తృతముగా ఉన్నది. అంతఃపుర స్త్రీలు ప్రాయికముగా శౌరసేనిలోనే మాట్లాడుతారు. పద్యభాగములు మాత్రము మహారాష్ట్రీప్రాకృతములో ఉంటాయి. క్రీ.శ. తొమ్మిదవశతాబ్దములో కర్పూరమంజరీ అనే సట్టకాన్ని (ప్రాకృతమయమైన నాటకాన్ని సట్టకము అని అంటారు) రాజశేఖరకవి శౌరసేనీ ప్రాకృతములో రచించినాడు. ఖడీబోలీ హిందీ భాష గూడా శౌరసేనీ ప్రాకృతమునుండి నిష్పన్నమైంది. భాస కాళిదాసాదుల

In Public domain. Digitization Muthulakshmi Research Academy
నాటకాలలోని గద్యభాగములు. శౌరసేనీ ప్రాకృతములోనే ఉన్నవి. (ఆయా పాత్రలు ప్రాకృతములో వ్యవహరించినప్పుడే ఈ అవసరమేర్పడింది) నిమ్నజాతికి, మధ్యజాతికి చెందిన పురుషులు, స్త్రీలు ఈ ప్రాకృతంలో వ్యవహరించినారు. సరళము, సరసము, శ్రవణసుభగము కావడం వల్ల ఈభాష ఎక్కువ లోకప్రియత్వాన్ని పొందింది.

శౌరసేని భాషవైశిష్ట్యము: సంస్కృతశబ్దాలకు సమములైన శౌరసేనీ పదాలు ఏర్పడినప్పుడీక్రింది విధముగా వర్ణాలలో మార్పు ఏర్పడుతుంది.

1) ప్రథమావిభక్తి ఏకవచనములో 'ఓ' అనే ప్రత్యయము చేరుతుంది.
ఉదా: సం. పుత్రః శౌ.ప్రా. పుత్తో

2) రెండు అచ్చుల మధ్యలో ఉన్న 'త' కారము 'ద' గా 'థ' 'ధ' గా మారుతుంది.
పృచ్ఛతి > పుచ్ఛది, శత > సద, అథ > అధ, కథమ్ > కధమ్

3) పదమధ్యములో ఉన్న క, తలు గ, దలుగా మారుతాయి. నాయకః > ణా అగు అతిథి > అదిధి, కృత > కిద. 'ద' కారమునకు మార్పు రాదు. జలదః > జలదో.

4) పదమధ్యములో ఉన్న మహాప్రాణములు ఖ, ఘ, థ, ధ, ఫ, భలు. 'హ' కారముగా మారిపోతాయి. ముఖ > ముహ, మేఘ > మేహి, వధూ > వహూ, అభినవ > అహిణవ.

5) 'న' కారము 'ణ' కారముగా మారుతుంది. నాథ > ణాధ, భగినీ > బహిణీ.

6) పద మధ్యములో ఉన్న 'ప' కారము 'వ'గా మారుతుంది. దీప > దీవ, అపి > అవి.

7) 'క్ష' క్ఖగా మారుతుంది. 'ధ్య' 'ఝ'గా మారుతుంది. ఇ క్షు > ఇక్ఖు, మధ్య > మజ్ఝ.

8) సర్వత్ర ఆత్మనేపదప్రయోగాలకు లోపము వచ్చింది. పరస్మైపదమే ప్రయుక్తమైంది.

9) లిట్, లుజ్, విధి లిజ్ రూపాలు లోపించినవి.

10) ద్వివచనము తొలగిపోయింది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మహారాష్ట్రీ ప్రాకృతము:

మహారాష్ట్ర దేశంలో మాటలాడేభాష మహారాష్ట్రీ అవుతుంది. కాని మహార శబ్దమే బహుళప్రచారంలో ఉన్నది. ఈ ప్రాకృతమునుండి మరాఠీభాష పుట్టిం ప్రాకృతాలన్నింటిలో అధికసాహిత్యము మహారాష్ట్రీలోనే ఉన్నది. సంస్కృ నాటకాలలోని పద్యాలన్నీ మహారాష్ట్రీలో ఉంటాయి. ఇందులో అతిప్రాచీన రచ హాలశాతవాహనచక్రవర్తి సంకలనము చేసిన గాహా సత్త సయీ (గాథాసప్తశ క్రీ.శ. ఒకటవ శబ్దము) ప్రవరసేనమహారాజు రచించిన సేతుబంధకావ్యము (క్రీ. అయిదవశతాబ్దము దీనికి రావణవహో అనే నామాంతరమున్నది) క్రీ. ఏడవశతాబ్దములో బప్పఇరాఓ (వాక్పతిరాజః) రచించిన గౌడవహో (గౌడవ కావ్యము. క్రీ.శ. ఏడవశతాబ్దములో జయవల్లభుడనే శ్వేతాంబర జైనసన్యా సంకలనము చేసిన 'వజ్జాలగ్గమ్' (వ్రజ్యాలగ్నమ్) క్రీ.శ. పదకొండవశతాబ్దము హేమచంద్రాచార్యుడు రచించిన 'కుమారపాలచరితము' కోఊహలుడ (కౌతూహలుడు) రచించిన లీలావఈ(లీలావతీ) కావ్యము మహారాష్ట్రీ రచన కర్పూరమంజరీ సట్టకములోని పద్యములన్నీ మహారాష్ట్రీ ప్రాకృతములోని భరతముని లెక్కించిన ప్రాకృతాలలో దాక్షిణాత్యప్రాకృతమంటే మహారాష్ట్రీయేన విద్వాంసులఅభిప్రాయము. కాని ప్రఖ్యాత ప్రాకృతవిద్వాంసులు శ్రీ తిరుమలరామచంద్రగారు శౌరసేనీ పేరుచెప్పిన భరతముని మహారాష్ట్రీ భాష పేర చెప్పకపోవడం వల్ల మహారాష్ట్రీ ప్రాకృతమనే పేరు తరువాత వచ్చి దండి మహాక (క్రీ.శ. 7వ శతాబ్దము) కాలానికి ఆ పేరు స్థిరపడి ఉండవచ్చునని మహారాష్ట్రమంత భారతదేశము మధ్య ప్రాంతములో విస్తృత భూమిలో వాడుకలో ఉన్న భాష అయి ఉండవచ్చునని భావించినారు. హాలశాతవాహనుడు "అమృతం ప్రాకృతకావ్యమ్ (అమియం పాఇఅ కవ్వం) అని మాత్రమే అన్నాడు. దండిమహాకవి గూడా మహారాష్ట్రీ రచనకు దాహరణంగా సేతుబంధకావ్యాన్ని పేర్కొనడము విశేషము. చూడండి.

మహారాష్ట్రాశ్రయాం భాషాం ప్రకృష్టం ప్రాకృతం విదుః ।
సాగరః సూక్తిరత్నానాం సేతుబంధాది తన్మయమ్ ॥ (కావ్యాదర్శము *1-34*)

ఏది ఎట్లున్నప్పటికినీ, ఇప్పుడు మరాఠీభాషకు మహారాష్ట్రీ ప్రాకృతానికి చాలా పోలికలుండటం స్పష్టము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మహారాష్ట్రీలోని విశేషాలు:

1) స్వరబాహుళ్యము. ఇందు అచ్చులు ఎక్కువగా ప్రయోగించబడుతాయి. ఉదా: అమృతమ్ > అమిఅమ్.

2) పదమధ్యంలో చివరిలో ఉన్న అల్పప్రాణాలకు (క, గ, జ, త, ద) లోపము వచ్చింది. ఉదా– లోకః > లోఓ, హృదయ > హి అ అ, ప్రాకృత > పా ఉ అ జానాతి > జాణాఇ.

3) పదమధ్యంలో చివరిలో ఉన్న 'య' కారానికి లోపము నిత్యము ఉదా– ప్రియ > పి అ, వియోగ > వి ఓ అ

4) పదమధ్యంలో చివరిలో ఉన్న మహాప్రాణము (ఖ, ఘ, థ, ధ, ఫ, భ) లకు 'హ' కారము ఆదేశముగా వస్తుంది. ఉదా– అథ > అహ, కథం > కహం, ముఖ > ముహ, లఘుక > లహుఅ, థ కారానికి 'హ' ఆదేశమగుట మహారాష్ట్రీ భాషావిశేషము శౌరసేనిలో థ కారీ స్థానములో 'ధ' కారము వస్తుంది.

5) ఊష్మ వర్ణాలు (శ, ష, స) 'హ' కారంగా మారుతాయి. ఉదా– దశ > దహ, ధనుష > ధణుహ, పాషాణ > పాహాణ, దివసం > ది అహం.

6) 'క్ష' కారము 'చ్ఛ' కారంగా మారుతుంది.
ఉదా: కుక్షి > కుచ్ఛి, ఇక్షు > ఉచ్ఛు.

7) కర్మణిప్రయోగంలో 'ఇజ్జ' అనే ప్రత్యయం చేరుతుంది.
ఉదా: పృచ్ఛ్యతే > పుచ్ఛిజ్జఇ– సంభావ్యతే > సంభావిజ్జఇ–

8) 'క్త్వా' ప్రత్యయ స్థానంలో 'ఊణ' ప్రయుక్తమవుతుంది.
పృష్ట్వా > పుచ్ఛి ఊణ, కృత్వా > కరి ఊణ

9) 'తుమ్' ప్రత్యయం, 'ఉం' గా 'క్త' ప్రత్యయం (త) 'అ' గా మారుతాయి.

10) 'అనీయర్' ప్రత్యయము 'అణిజ్జ' గా మారుతుంది. కరణీయ > కరణిజ్జ.

మాగధీ ప్రాకృతము:

ఇది మగధప్రాంతంలో వ్యవహారంలో ఉన్న భాష. అశ్వఘోషుని నాటకంలో మాగధీ భాష ప్రాచీన రూపాలు లభిస్తున్నాయి. అభిజ్ఞానశాకుంతలం, మృచ్ఛకటికంలో మాగధి ప్రయోగాలు లభిస్తున్నాయి. అంతఃపుర పరిచారకులు, గుఱ్ఱాలను కాసే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కాపరులు మాగధిలో మాట్లాడుతారని భరతముని చెప్పెను. మార్కండేయుడు ప్రా
వ్యాకరణంలో భిక్షవులు, క్షపణకులు, రాక్షసులు, చేటులు మొదలైనవారు మాగధిలో
మాట్లాడుతారని చెప్పెను. శ్రీలంకలో పాళీ ప్రాకృతాన్ని, మాగధి అని అంటా
మగధనుండే పాళీ త్రిపిటకాలు శ్రీలంకకు పోవడమే దీనికి కారణము. శాకా
చాండాలీ, శాబరీ భాషలు మాగధి నుండే పుట్టినవి. ఆధునిక భారతీయభాషల
మైథిలీ, భోజపురీ, బెంగాలీ, ఓఢ్రభాష, అస్సామీ భాషలు మాగధినుండే పుట్టిన

మాగధీభాషలోని విశిష్టత:

1) ష, స, ల స్థానంలో 'శ' కారము ప్రయోగించబడుతుంది.
ఉదా: పుత్రస్య > పుత్తస్స, పుత్తశ్శ, భవిష్యతి > భవిశ్శది.

2) 'ర' కారస్థానంలో 'ల' కారము వస్తుంది.
ఉదా: పురుషః > పులిశే, రాజ్ఞః > లాఅణో.

3) 'జ' కారము 'య' కారంగా మారుతుంది. సంస్కృతంలోని 'య' కార
మాగధిలో యథాతథంగా ఉంటుంది.
జానాతి > యాణాది, జాయతే > యాయదే, యథా > యధా.

4) ద్య, ర్జ, ర్య, లు 'య్య'గా మారుతాయి.
అద్య, ఆర్య > అయ్య, మధ్య > మయ్య.

5) ణ్య, న్య, జ్ఞ, ఞ్జ, అనే నాలుగు సంయుక్తాక్షరాలు. ఞ్ఞ గా మారుతాయి.

6) పదమధ్యంలో, చివరిలో ఉన్న 'ఛ్ఛ' 'శ్ఛ'గా మారుతుంది.
గచ్ఛతి > గశ్ఛది.

7) ర్థ, స్థ అనే అక్షరాలు స్త గా మారుతాయి.
అర్థః > అస్తే, ఉపస్థిత > ఉవస్తిద.

8) 'ష్క' 'స్క'గా, 'ష్ట' స్టగా మారుతాము.
శుష్క > శుస్క, కష్ట > కస్ట.

9) ప్రథమావిభక్తి ఏకవచనములోని విసర్గ, 'ఏ' కారంగా మారుతుంది.
పురుషః > పులిశే, దేవః > దేవే, ఏషః > ఏశే.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అర్థమాగధీ భాష:

ఈ భాష మాగధీ, శౌరసేనీ భాషల మధ్యలో నిలుస్తుంది. పై రెండు భాషల స్వరూపాల కలయిక ఇక్కడ కనిపిస్తుంది. ప్రాచీన కోసలదేశ సమీపవర్తి భాష యిది. మాగధీ శౌరసేనీ భాషల సమ్మేళనము వల్ల ఇది అర్థమాగధి అనే పేరు తెచ్చుకున్నది. జైన ఆగమాలభాషకావడంవల్ల దీన్ని ఋషిభాష, ఆర్యభాష అని కూడా అంటారు. ఈ భాషలో విస్తృతంగా జైన సాహిత్యము లభిస్తుంది. ఇది గద్య పద్యాత్మకమైనది. సాహిత్యదర్పణకారుడు దీనిని చేటులు, రాజపుత్రులు, శెట్టిజాతివారు మాట్లాడే భాష అని అన్నాడు.

'చేటానాం రాజపుత్రాణాం శ్రేష్ఠినాం చార్ధమాగధీ' (సా.ద. 6-610).

అశ్వఘోషుని నాటకం (సారిపుత్ర ప్రకరణము)లో ముద్రారాక్షసము, ప్రబోధచంద్రోదయనాటకాలలో ఈ భాష ప్రయోగాలు కనిపిస్తాయి.

అర్థమాగధిలోని విశిష్టత:

1) దంత్యం, మూర్ధన్యంగా మారడం - స్థిత > ఠియ.

2) శకార, షకారాలు, 'స'గా మారడం - శ్రావక > సావగ.

3) య కారము, జ కారంగా మారడం - యౌవన > జొవ్వణ.

4) సంయుక్తాక్షరాలలో స్వరభక్తి ద్వారా అచ్చు చేరడము.
కృష్ణ > కసిన - స్నాన > సినాన - (ష్ణ - సిన - షకార ణకారాల మధ్య ఇకారము)

5) సంధి స్థలాలలో 'మ' కారం చేరడం - అన్యోనమ్ > అన్నమన్నమ్ అణ్ణమణ్ణమ్.

6) స్పర్శాక్షరము లోపించడం వల్ల 'య్' శ్రుతి ఏర్పడడము సాగర > సాయర.

7) సంధిస్థానాలలో స్వర భక్తి (సంయుక్తాక్షరము విడిపోయి మధ్య అచ్చు చేరడం) ఏర్పడడము.
ద్వ్యహేన > దుయాహేణ, స్వాఖ్యత > సుయక్ఖాయ.

8) పద్యములో శౌరసేని ప్రవృత్తి, గద్యములో మాగధి ప్రవృత్తి ఉంటుంది.
పద్యము - పురిసో, గద్యం - పులిశే.

* * * * *

In Public domain. Digitization Muthulakshmi Research Academy

రత్నావళీ

క్రీ.శ. ఏడవ శతాబ్దములో శ్రీ హర్షవర్ధనచక్రవర్తి రత్నావళి, ప్రియదర్శి నాగానందము అనే మూడు సంస్కృతరూపకాలను రచించెను. నాటిక లక్షణా అన్నీ ఉండి ఐదు అంకాలకన్న తక్కువగా ఉన్న రూపకాన్ని నాటిక అని అంటా రత్నావళీ, ప్రియదర్శికలు నాటికలు. ఇందులో స్త్రీ పాత్రల ప్రాచుర్యము, శృంగార ప్రాధాన్యమూ ఉంటుంది. వాసవదత్తా వత్సరాజుల ప్రణయగాథ లోకోత్తరవ భాసమహాకవి ప్రతిజ్ఞాయౌగంధరాయణ స్వప్నవాసవదత్త నాటకాలలో ఈ కథ అమరత్వము కల్పించెను. మాలవికాగ్ని మిత్రనాటకంలోని కథ ప్రౌఢనాయకుని అంతఃపురములో ఎందరో భార్యలుండగా ఒక నవయువతితో అతడు ప్రేమ పడటం, దాగుడు మూతలు, దండనల తరువాత పట్టపురాణి ఆమోదంతో వివాహం జరగడం, రత్నావళిలో ఉదయనకథకు ఈ కథను జోడిం జనానురంజకమైన నాటికను ఈ కవి రచించెను. దశరూపకాది శాస్త్రగ్రంథాల ఈ రత్నావళి నాటికలోని శ్లోకాలు అధికసంఖ్యలో ఉదాహరణంగా ఉద్ధరించడంవ దీనికి జనంలో ఉండే ఆదరణ తెలుస్తున్నది.

ప్రస్తుత ప్రాకృత పాఠ్యభాగము రెండవ అంకంలోని నాయిక సాగరిక కొర అన్వేషించే ఇద్దరు అంతఃపుర పరిచారికల సంభాషణను వివరిస్తుంది. ఇది శౌరసే ప్రాకృతభాషలో ఉంది. దాని సంస్కృతఛాయను తెనుగు అనువాదాన్ని ఇక్క పొందుపరచడమైనది.

1. रत्नावली

ప్రా. सुसङ्गता - हद्धी हद्धी । अह दाणिं मम हत्थे इमं सारिअं णिक्खिविअ क गदा मे पिअसही साअरिआ ।

సం. सुसङ्गताः- हा धिक्! हा धिक्! अथेदानीं मम हस्ते इमां सारिकां निक्षि कुत्र गता मे प्रियसखी सागरिका ।

సుసంగత: అయ్యో! అయ్యో! ఇప్పుడీ గోరువంకను నా చేతిలో పెట్టి నా ప్రియస సాగరిక ఎక్కడకు పోయి ఉంటుందో?

ప్రా. निपुणिका - उअलद्धो क्खु मये भट्टिणो वुत्तन्तो । ता जाव गदुआ भट्टिणी णिवेदेमि । (इति परिक्रामति)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సం. निपुणिका :- उपलब्धः खलु मया भर्तुः वृत्तान्तः । तद्यावद् गत्वा भट्टिन्यै निवेदयामि ।

నిపుణిక: నాకు భర్త (రాజు) ఎక్కడున్నాడో తెలిసింది. నేను వెళ్ళి భట్టిని (మహారాజ్ఞి)కి విన్నవించగలను.

ప్రా. सुसङ्गता - हला णिउणिए कहिं दाणिं तुमं विम्हओक्खित्तहिअआ विअ इह ट्ठिदं मं अवहीरिअ कुदो अदिक्कामसि ।

సం. सुसङ्गता :- हला निपुणिके! कुत्रेदानीं त्वं विस्मयोत्क्षिप्तहृदया इव इह स्थितां माम् अवधीर्य कुतः अतिक्रामसि ।

సుసంగత: హలా! నిపుణికా! ఏమి ఏమి? ఆశ్చర్యము, తత్తరబాటుతో అలజడి పొందిన హృదయము గలదానివలె నీవు ఇక్కడే ఉన్న నన్ను గమనించకుండా పోతున్నావు!

ప్రా. निपुणिका - कधं पिअसही सुसङ्गदा! हला सुसङ्गदे । सुट्ठु तुए जाणिदं । एद क्खु मम विह्मअस्स कारणं । अज्ज किल भट्टा सिरिपव्वदादो आअदस्स सिरि खण्डदासणामहेअस्स धम्मिअस्स सआसादो - अआलकुसुमसञ्जणणदोहअं सिक्खिअ अत्तणो पडिग्गहिदं णोमालिअं कुसुमसमिद्धिसोहिअं करिस्सदिति तहिं एदं वृत्तन्तं जाणिदुं देवीए पेसिदह्मि । तुमं उण कहिं पत्थिदा ।

సం. निपुणिका:- कथं प्रियसखी सुसङ्गता । हला सुसङ्गते । सुष्ठु त्वया ज्ञातम् । एतत्खलु मम विस्मयस्य कारणम् । अद्य किल भर्ता श्रीपर्वतात् आगतस्य श्रीखण्डदासनामधेयस्य धार्मिकस्य सकाशात् अकालकुसुमसञ्जननदोहदं शिक्षित्वा आत्मनः प्रतिग्रहीतां नवमालिकां कुसुमसमृद्धिशोभितां करिष्यतीति तदेतद्वृत्तान्तं ज्ञातुं देव्या प्रेषितास्मि । त्वं पुनः कुत्र प्रस्थिता ।

నిపుణిక:- ఓహో! ప్రియసఖి సుసంగత యా! హలా! సుసంగతా! నీవు చక్కగా గుర్తించితివి. ఇది నా తత్తరబాటుకు కారణము. నేడు శ్రీపర్వతము నుండి వచ్చిన శ్రీఖండదాసుడనే ధార్మికుని వద్దనుండి రాజు అకాలకుసుమసంజననానికి (కాలం కాని కాలంలో దోహదప్రక్రియ వల్ల పూలు పూయించడం) దోహదప్రక్రియ నేర్చుకొని తాను పెంచుకొన్న నవమాలికాలతకు పూలు పూయించనున్నారని తెలిసి ఈ వివరాలు కనుక్కోవడానికి మహారాజ్ఞి చేత పంపించబడ్డాను. మరి నీవు ఎక్కడకు బయలుదేరినావు?

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రా. सुसङ्गता - पियसहिं आसरिअं अण्णेसिदुं ।

సం. सुसङ्गता :- प्रियसखीं सागरिकामन्वेष्टुम् ।

నిపుణిక:- హలా! చిత్రఫలకాన్ని రంగులపెట్టెను పట్టుకొని తత్తరబాటుత కదళీగృహాన్ని ప్రవేశిస్తున్న సాగరిక నాకు కనిపించింది. ఓ ప్రియసఖీ! నీవు అట పొమ్ము. నేను కూడ మహారాజ్ఞి దగ్గరకు పోతాను.

(ఇద్దరును నిష్క్రమించెదరు)

* * * * *

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అభిజ్ఞానశాకుంతలము

జగత్ప్రసిద్ధమైన ఈ నాటకంలో ఐదవఅంకంలోనిది ఈ ప్రాకృత పాఠ్యభాగము. ఇది శాపగ్రస్తశకుంతలను దుష్యంతుడు గుర్తించలేకపోవడం, రాజు తనను మోసగించెనని శకుంతల పరితపించడం వర్ణించే రసవత్తర ఘట్టం ఇది. ఇది నాటకంలోని పతాకసన్నివేశం. శౌరసేనీ ప్రాకృత పాఠ్యాంశములో దుష్యంత మహారాజు మాట్లాడిన మాటలు సంస్కృతభాషలో ఉండడం వలన ఆ మాటలను కలుపలేదు. కాని కథాగమనానికి అనువుగా ఆ మాటలను, తెలుగు అనువాదాన్ని పాఠకుల కొరకు పొందు పరచడమైనది.

2. अभिज्ञानशाकुन्तलम्

ప్రా. शकुन्तला - (अपवार्य) (आत्मगतम्) इमं अवत्थंदरं गदे तारिसे अणुराए किं वा सुमराविदेण । अधवा अत्ता दाणिं मे सोअणिज्जो त्ति ववसिंदं एदं । (प्रकाशम्) अज्ञउत्त । (इत्यर्धोक्ते ।) संसइदे दाणिं परिणए ण एसो समुदाआरो । पोरव ण जुत्तं णाम दे पुरा अस्समपदे सहावत्ताणाहिअअं इमं जणं समअपुव्वं संभाविअ संपदं ईरिसेहिं अक्खरेहिं पच्चाचाक्खिदुम् ।

సం. शकुन्तला :- (अपवार्य) (आत्मगतम्) एतदवस्थान्तरं गते तादृशे अनुरागे किं वा स्मारितेन । आत्मा इदानीं मे शोचनीय इति व्यवसितमेतत्। (प्रकाशम्) आर्यपुत्र । (इत्यर्धोक्ते) संशयिते इदानीं परिणये नैष समुदाचारः । पौरव न युक्तं नाम ते पुरा आश्रमपदे स्वभावोत्तानहृदयमिमं जनं समयपूर्वं सम्भाव्य सांप्रतमीदृशैरक्षरैः प्रत्याख्यातुम् ।

శకుంతల: (వైదొలగి – ఆత్మగతముగా) అంతటి లోకోత్తరమైన అనురాగానికి ఈ గతి పట్టిన తరువాత జ్ఞాపకము చేసి మాత్రము లాభమేమి? నన్ను గూర్చి నేను ఇప్పుడు విచారించటమే అని నిర్ణయమైనది. (అంతకన్న చేయగలిగింది ఏమీ లేదు. (ప్రకాశముగా) ఆర్యా! (అర్ధోక్తిలో) పరిణయమే సంశయాస్పదమైనప్పుడిది సముదాచారము కాదు) పౌరవ! పూర్వము ఆశ్రమపదములో స్వాభావికంగా ప్రేమవిహ్వలహృదయురాలను నన్ను ఒడంబడిక చేసి మన్నించి ఇప్పుడీవిధమైన మాటలతో ప్రత్యాఖ్యానము చేయడం నీకు యుక్తము కాదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

దుష్యన్తః : (కర్ణౌ పిధాయ) శాన్తం పాపమ్

వ్యపదేశమావిలయితుం కిమీహసే జనమిమం చ పాతయితుమ్ ।
కూలంకషేవ సిన్ధుః ప్రసన్నమ్మస్తటతరుం చ ॥

దుష్యంతుడు: (చెవులు మూసుకొని) పాపము శమించుగాక!

రెండు ఒడ్డుల ఒరసికొని పారు నది ఒడ్డులను తాకుటచే స్వచ్ఛముగా ఉన్న తన నీటిని బురదనీటిగా చేయుటయేగాక ఒడ్డున ఉన్న చెట్టును కూడ పడవేయునట్లు నీ వంశమునకు ఉన్న పేరును పోగొట్టుటకు, నన్ను నీచస్థితికి దిగజార్చుటకు నీవేల కోరుచున్నావు?

ప్రా. शकुन्तला - होदु जइ परमत्थदो परपरिग्गहसंकिणा तुए एव्वं पउत्तं, आहिण्णा - णेण इमिणा तुह संदेहं अवणइस्सम् ।

సం. शकुन्तला :- भवतु यदि परमार्थतः परपरिग्रहशङ्किना त्वया एवं प्रवृत्तम् अभिज्ञानेनानेन एव सन्देहम् अपनेष्यामि ।

శకుంతల: అట్లయిన నీవు నిజముగానే అన్యస్త్రీని పరిగ్రహించుట పాపమని సంశయించుచు ఈ విధముగా మాటలాడి ఉంటే ఈ అభిజ్ఞానముతో నీ సందేహమును తొలగించెదను.

దుష్యన్తః : ఉదారః కల్పః.

దుష్యంతుడు – మంచి అభిప్రాయము.

ప్రా. शकुन्तला - हद्धि हद्धि अंगुलीअअसुण्णा मे अंगुली ।
(सविषादं गौतमीमवेक्षते)

సం. शकुन्तला - हा धिक्! हा धिक्! अङ्गुलीयकशून्या मे अङ्गुली ।
(सविषादं गौतमीमवेक्षते)

శకుంతల: అయ్యో! అయ్యో! నా వేలికి ఉంగరము లేదు.
(విషాదముగా గౌతమివంక చూచును)

ప్రా. गौतमी - णूणं सक्कावदारब्भंदरे सईतित्थं वंदमाणाए तुह हत्थादो पब्भट्ठं अंगुलीअअं ।

సం. गौतमी :- नूनं शक्रावताराभ्यन्तरे शचीतीर्थं वन्दमानायास्तव हस्तात् प्रभ्रष्टमङ्गुलीयकम् ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy
చెలికత్తె గౌతమి: శక్రావతారంలో శచీ తీర్థంలో నీవు వందనము చేస్తూ ఉండగా నీ చేతిలోనుండి ఉంగరము జారిపోయి ఉంటుంది. ఇదే నిక్కము.

దుష్యన్తః : (సస్మితం) ఇదం తత్ ప్రత్యుత్పన్నమతిస్త్రైణమితి యదుచ్యతే

దుష్యంతుడు – (నవ్వుచూ) స్త్రీలు సమయానుకూలమైన తెలివిగలవారని ఇందుకే అందురు.

ప్రా. शकुन्तला - एत्थ दाव विहिणा दंसिदं पहुत्तणं । अवरं दे कहइस्सं। णं एक्कस्सिं दिअहे णोमलिआमंडवे णलिणीपत्तभाअणगदं उदअं तुह हत्थे संणिहिदं आसी ।

సం. शकुन्तला :- अत्र तावद्विधिना दर्शितं प्रभुत्वम् । अपरं ते कथयिष्यामि। नन्वेकस्मिन् दिवसे नवमालिकामण्डपे नलिनी पत्रभाजनगतं उदकं तव हस्ते सन्निहितमासीत् ।

శకుంతల: ఇక్కడ విధిచేత తన ఆధిక్యము నిరూపితమైంది. మరొక విషయాన్ని చెబుతాను. ఒకరోజు నవమాలికా మండపములోనుండగా నీచేతిలో తామరాకులో నీరున్నది.

దుష్యన్తః : శ్రోతవ్యమిదానీం సంవృత్తమ్

దుష్యంతుడు – జరిగినదిపుడు వినవలసినదే.

ప్రా. शकुन्तला - तक्खणं मह पुत्तकिदओ दीहापंगो णाम हरिणपोदओ उवट्ठिदो । तदो तुए दाव पुढमं एसो पिबदु त्ति अणुअंपिणा उवच्छंदिदो उअएण । ण उण सो दे अपरिअआदो हत्थब्भासं उवगदो । पच्छा तस्सिं एव्व मए गहीदे सलिले किदो देण पणओ । तदो इत्थं पहसिदो सि सव्वो सगंधेसु विस्ससदि, दुवे विखु एत्थ आरण्णअ त्ति ।

సం. शकुन्तला :- तत् क्षणं मम पुत्रकृतको दीर्घापाङ्गो नाम हरिणपोतकः उपस्थितः । ततस्त्वया तावत् प्रथमं एष पिबतु इति अनुकम्पिना उपच्छन्दितः उदकेन । न पुनरसौ ते अपरिचयात् हस्ताभ्यासम् उपगतः । पश्चात् तस्मिन्नेव मया गृहिते सलिले कृतस्तेन प्रणयः । तदा इत्थं प्रहसितोऽसि सर्वो सगन्धेषु विश्वसिति उभावपि खलु अत्र अरण्यकाविति ।

శకుంతల: తత్క్షణము. నా పెంపుడుబిడ్డ దీర్ఘాపాంగమనే జింకపిల్ల అక్కడకు వచ్చింది. అప్పుడు నీవు ఈ జింకముందు నీటిని త్రాగనీ అని నీటిని అందించటం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

జరిగింది. అపరిచయం వల్ల ఆ జింకపిల్ల నీ దగ్గరకు రాలేదు. తరువాత అదే నీటిని నేను చేతిలోకి తీసుకుంటే త్రాగింది. అప్పుడు నీవీ విధంగా పరిహసించితివి. అందరూ సగంధులయందు విశ్వసిస్తారు. మీరుభయులూ ఆరణ్యకులు కదా! అని.

దుష్యన్తః : ఏవమాదిభిరాత్మకార్యనిర్వర్తినీనామనృతమయవాఙ్మధుభిరాకృష్యన్తే విషయిణః.

దుష్యంతుడు – తమ పనులను సాధించుకోదలచిన స్త్రీలు అసత్యములను పలికితే, విషయలోలుపులు ఆ తేనెలవంటి మాటలతో ఆకర్షింపబడెదరు.

ప్రా. शकुन्तला - (सरोषम् ।) अणज्ज! अत्तणो हिअआणुमाणेण पेक्खसि। को दाणि अण्णो धम्मकञ्चुअप्पवेसिणो तिणच्छण्णकूवोव मस्स तुह अणुकिदिं पढिवदिस्सदि ।

సం. शकुन्तला :- (सरोषम्) अनार्य! आत्मनो हृदयानुमानेन प्रेक्षसे । क इदानीमन्यो धर्मकञ्चुकप्रवेशिनः तृणच्छन्नकूपोपमस्य तवानुकृतिं प्रतिपत्स्यते ।

శకుంతల: (రోషంతో) అనార్యుడా! నీవు హృదయంలో ఏదో అనుమానం పెట్టుకొని చూస్తున్నావు. వేరెవ్వరు ధర్మకంచుకాన్ని ధరించి గడ్డీగాదముతో కప్పివేసిన పాడుబడ్డబావివంటి నీ బోటి వారివలె ప్రవర్తించగలరు?

దుష్యన్తః : (ఆత్మగతమ్) సందిగ్ధబుద్ధిం మాం కుర్వన్నకైతవ ఇవాస్యాః కోపో లక్ష్యతే। (ప్రకాశం) భద్రే ప్రథితం దుష్యన్తచరితం । తథాపీదం న లక్షయే ।

దుష్యంతుడు – (తనలో) కపటములేని ఈమె కోపము చూచినాపై నాకే సందేహము కలుగజేయుచున్నది. (బయటకు) అమ్మా! దుష్యంతుని చరితము లోకప్రసిద్ధము. కాని ఇటువంటిది ఎప్పుడు కని ఉండలేదు.

ప్రా. शकुन्तला - सुटठु दाव सच्छंदआरिणी किद ह्मि जा अहं इमस्स पच्चएण मुहमहुणो हिअअविसस्स हत्थब्भासं उवगदा ।

సం. शकुन्तला :- सुष्ठु तावत् स्वच्छन्दचारिणी कृतास्मि या अहं अस्य प्रत्ययेन मुखमधोः हृदयविषस्य हस्ताभ्यासमुपगता ।

శకుంతల: నేను స్వైరిణిని అని చాలా బాగా నిరూపించబడింది. ఓహ్! ముఖంలో తేనె, హృదయంలో విషం నింపుకున్న ఇతడి చేతిలో చిక్కితిని కదా!

* * * * *

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మృచ్ఛకటికము

క్రీ॥శ॥ మూడు, నాలుగుశతాబ్దములకాలంలో శూద్రకమహాకవి రచించినదీ మృచ్ఛకటికము. ఇది పది అంకాల ప్రకరణము. మృత్ + శకటికమ్ అంటే మట్టిబండి అని అర్థము. విశ్వవిఖ్యాతమైన ఈ ప్రకరణములో అనేకరకములైన ప్రాకృతాల ప్రయోగాలు, వివిధ పాత్రలతో సన్నివేశ వైవిధ్యములతో ఉంటాయి.

ప్రస్తుతాంశము ప్రవహణవిపర్యయము (బండ్లు మారుట) అనే ఆరవ అంకములోని కథ. బండి ఈ కథలో ఒక ప్రతీకము. ఎద్దులబండ్లు, పిల్లలాడుకునే మట్టిబండి, సంపన్నుల ఇండ్లలో ఉండే బంగారుబండి. కథాగమనంలోని ఎగుడుదిగుడులను సూచిస్తుంది. ఇక్కడ నాయిక వసంతసేన, చేటి, చారుదత్తుని ఇంటిలోని పరిచారిక రదనిక, చారుదత్తుని కుమారుడు మాట్లాడుకుంటున్నారు – క్రిందటి రాత్రి వేశ్య ఐన వసంతసేన అభిసారికగా చారుదత్తుని ఇంటిలోనికి ప్రవేశించి ఒకరాత్రి అక్కడ గడుపుతుంది తెల్లవారింది. చూడండి.

3. मृच्छकटिकम्

(ततः प्रविशति चेटी)

ప్రా. चेटी - कधं अज्ज वि अज्जआ ण विवुज्झदि? भोदु, पविसिअ पडिबोधइस्सं ।

(इति नाट्येन परिक्रामति)

సం. चेटी :- कथमद्यापि अज्जुका (आर्यका) न विबुध्यते? भवतु, प्रविश्य प्रतिबोधयिष्यामि । (इति नाट्येन परिक्रामति)

చేటి: ఏమి! ఏమి! ఆర్య ఇప్పటిదాకా ఇంకా నిద్ర లేవలేదా! నేను లోనికి వెళ్ళి నిద్ర లేపివస్తాను.

(నాట్యముతో రంగస్థలముపై కదలాడుతుంది)

(అప్పుడు శరీరాన్ని దుప్పటితో కప్పుకొని పడుకొని ఉన్న వసంతసేన కనబడుతుంది)

(ततः प्रविशत्याच्छदितशरीरा प्रसुप्ता वसन्तसेना)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రా. चेटी - (निरूप्य) उत्थेदु उत्थेदु अज्जआ । पभादं संवुत्तं ।

సం. चेटी - (निरूप्य) उत्तिष्ठतु उत्तिष्ठतु अज्जुका । प्रभातं संवृत्तम् ।

చేటి: (పరికించి చూచి) ఆర్యా! లే లెమ్ము. తెల్లవారిపోయింది.

ప్రా. वसन्तसेना - (प्रतिबुध्य) कधं रत्तिज्ञेव्व पभादं संवुत्तं?

సం. वसन्तसेना :- (प्रतिबुध्य) कथं रात्रिरेव प्रभातं संवृत्तम्?

వసంతసేన: (నిద్రనుండి లేచి) ఏమిటి? అప్పుడే తెల్లవారిపోయిందా!

ప్రా. चेटी - अम्हाणं एसो पभादो । अज्जआए उण रत्ति ज्ञेव्व ।

సం. चेटी :- अस्माकमेतत् प्रभातम् । (एष प्रभातः) अज्जुकाया पुनः रात्रिरेव।

చేటి: మాకిది తెల్లవారినట్లమ్మా. తమకు మాత్రమిది రాత్రి గావచ్చును.

ప్రా. वसन्तसेना - हञ्जे । कहिं उण तुम्हाणं जूदिअरो?

సం. वसन्तसेनाः हञ्जे! कुत्र पुनः युष्माकं द्यूतकरः?

వసంతసేన సఖీ! మీ జూదగాడెక్కడనున్నాడో గదా!

(చారుదత్తుని ఇంటిలో ఉంచిన వసంతసేన నగలను శర్విలకుడు దొంగిలిస్తాడు. ఆ మాట చెప్పడానికి ఇష్టపడక ఆ నగలను తాను జూదంలో ఓడిపోయానని చెప్పి విదూషకుని వెంట తన భార్య మెడలో ఉన్న రత్నావళిని చారుదత్తుడు వసంతసేనకు పంపిస్తాడు. దొంగతనం జరిగిన సంగతి అప్పటికే వసంతసేనకు తెలుస్తుంది. అందుకే చారుదత్తుని ఆమె జూదగాడని పరిహాసపూర్వకంగా అంటూ ఉంటుంది)

ప్రా. चेटी - अज्जए । वड्ढमाणअं समादिसिअ पुप्फकरंडअं जिण्णुज्जाणं गदो अज्जचारुदत्तो ।

సం. चेटी :- आर्यके (अज्जुके) वर्धमानकं समादिश्य पुष्पकरण्डकं जीर्णोद्यानं गतः आर्यचारुदत्तः ।

చేటి: ఆర్యా! వర్ధమానకుని సమాదేశమును తెలిపి ఆర్యచారుదత్తుడు పుష్పకరండకమనే జీర్ణోద్యానానికి వెళ్ళిపోయెను.

ప్రా. वसन्तसेना - किं समादिसिअ?

